"అదికాదయ్యా మగడా. రేపు ఉదయం తొమ్మిదికల్లా ఆ ఏడ్ ఏజెన్సీవాళ్లు వస్తామంటున్నారు. అప్పుడు మీరుంటే బాగుంటాది గదాని" మా ప్రొడ్యూసర్‌గారు మామూలు ధోరణిలోకాక కొంచెం మందస్వరంలోనే అన్నారు.

"నన్నేం చెయ్యమంటారు సర్. నలుగురితోబాటు నారాయణ -స్క్రీన్ ప్లే రైటర్స్, స్క్రిప్టు రైటర్స్‌తో సహా కథలు తయారుచేసేవాళ్లు కూడా ఈ పగలూ రాత్రీ కూడా ఒకరికొకరం పరిచయాలు చేసుకోడం, కష్టసుఖాలు, రిపిటిషన్లు లేకుండా ప్లాన్ చేసుకోవడం- ఇవన్నీ మాట్లాడుకోవాలని, నోట్సులు రాసుకోవాలని-"

"అంటే, మీరొక యూనియన్ పెడతారా?"

"చ... ఛ... అదేం లేదండీ, పేరుకి ఇది పిక్నిక్కేగాని మేం చేసేదంతా మీ వ్యాపారపు పనే సార్. మీరేకాక మరో అయిదారుమంది ఛానల్ ఓనర్స్‌కూడా తమిళ సీరియల్స్ కొంటున్నారు కదండీ. ఒకరు ప్లాన్ చేసుకునే సీరియల్‌లాగా మరొకరు చేసుకోకుండా చర్చించుకోవడం ముఖ్యమైన పనండి. ఇంకా ఎన్నో వివరాలూ విశేషాలూ - ఒచ్చేక చెప్తాను కద, సార్?"

మొత్తానికి ఎలాగైతేనేం, అందరు ప్రొప్రయిటర్లూ పర్మిషన్లు ఇచ్చారు.

❄ ❄ ❄

అదేదో ట్రాన్సుపోర్టు కంపెనీవాళ్లు ఒక డీలక్సు వ్యాను మంచి కన్‌సెషన్ రేటులో ఇచ్చారు. ముందురోజు ట్రిప్పులో వంటవాళ్లు వెళ్లారు. పాత్ర సామానులూ, పదార్థాలూ వాళ్లతోనే వెళ్లాయి. దానికి ట్రాన్సుపోర్టు కంపెనీవాళ్లు అసలేమీ చార్జి చేయలేదు. "మా తోటలో మీరు వనభోజనాలు ఏర్పాటు చేసుకున్నారు. అంటే స్థలం మేం ఇచ్చినట్టే. లగేజీలు మా వ్యానులో తీసుకెళ్లి ఒప్పగిస్తే ఆ భోజనాలన్నీ మేం పెట్టినట్లే సంతోషిస్తాం. అటునుండి వంటవాళ్లు, సామానులూ, మీరూ - మొత్తమంతా ఒకటే



# అడవి

భరాగో

ట్రిప్పు. ఆఫ్టరాల్ ఇరవై కిలోమీటర్లు ఇటూ ఇరవై రెండు అటూ, మొత్తం యాభై కిలోమీటర్లు కూడా కాలేదు." అని 'ఉదార వద్దారు.'

ప్రోగ్రామ్ అంతా నరసారెడ్డి పగడ్బందీగా తయారుచేసేడు. ఉదయం ఏడుంపావుకి యావన్మంది మీ లక్ష్మీ సెంటర్‌కి చేరుకోవాలి. ఏడూ ఇరవైకి వ్యాను బయలుదేరుతుంది. తొమ్మిది గంటలకి కాఫీ టిఫిన్లు. ఎనిమిదింపావు నుండి సెషన్లు ప్రారంభం. ఈ ట్రిప్పులో వెళ్లే వాళ్లందరిలోనూ సృజనాత్మక శక్తి ఉంది. ఎవరి ఊహలలోకి వచ్చే ఐడియాలు వాళ్లు చెప్తారు. ముందుగా 1,2,3 ఇలా 16 వరకూ చీటీలు రాసి మడతలు పెట్టి లాటరీ తీసుకుంటాం. అప్పుడు వరసగా ఎవరి ఆలోచనలు వారు వివరిస్తారు. సుబ్బారాయుడు అని ఒకాయనున్నాడు. ఇతను 'చంద్రవంక కంపెనీ'లో జూనియర్ రైటర్. దస్తూరి బావుంటుంది. ఎవరేమి చెప్పినా ఇంచుమించు చెప్పినంత స్పీడులో రాయగలిగే చురుకు వుంది. చెప్పినవాళ్లు, వినేవాళ్లు కూడా కొన్ని నోట్సు తీసుకొని చర్చలలో వాళ్ల వివరణను, ఆలోచనను రెండో సెషన్‌లో చెప్తారు.

మధ్యలో ఒక టీ ఉంటుంది. సమావేశం తోటలోనే కనుక సిగరెట్టు నిషేధం లేదు. కాని, ఇద్దరో, ముగ్గురో లేచి విడిగా వెళ్లి తాగడంగాని పేకాటగాని వీల్లేదు. మొదటి సెషన్ పన్నెండు గంటలకి ఆపేస్తాం. భోజనం ఒంటిగంటన్నరకి. ఆ లోపుని ఎవరి ఇష్టం వారిది.

నరసారెడ్డి ప్లాను మా కొచ్చే ఆలోచనలతో ఆగిపోలేదు. భోజనంలో ఏమిటేమిటి ఉండాలి అనేది కూడా షెడ్యూల్ చేసేడు. ఈ వనభోజనం సందర్భంగా డిస్కషన్స్‌లో కూర్చునే పదహారు మందిలో ఎవరికి ఏయే పదార్థాలు ఇష్టమో (ఏవేవి నచ్చవో) భోగట్టాచేసి ఆ జాబితాకి ఒక రూపాన్నిచ్చి దాన్ని వంటవాళ్లకి అప్పచెప్పాడు.

భోజనాలయ్యాక రెండో సెషన్. ఇందులో రచయితలు (కూచుంటారు గాని) మాట్లాడకూడదు. మాతో రావడానికి అంగీకరించిన ముగ్గురు ప్రొడ్యూసర్లు, ఇద్దరు నిర్వాహకులూ అయిదుగురు స్క్రీను ప్లే రైటర్లూ మాత్రమే ఉదయంపూట జరిగిన చర్చల నుంచి పాయింట్లు తీసి పునరుక్తి దోషాలూ కష్టసాధ్య నిర్వహణలూ లేకుండా చెయ్యడానికి ఏ మార్గాలలో వెళ్లాలి - అని చర్చిస్తారు. ఒక కంపెనీవారు చిన్న చిన్న మార్పులతో ఎలాంటి కొత్త అయిడాలు పుట్టించుకోగలరో అదంతా చర్చకు వస్తుంది. ఒకే (తమిళ) సీరియల్‌ని ఇద్దరు, ముగ్గురు కంపెనీల వాళ్లు కొనుక్కోనవసరం లేకుండా అదే కథని అటూ ఇటూ చేసి రెండు, మూడు సీరియల్సు తెలుగులో ఎలా నిర్మించవచ్చు - అనేది 'అండ ప్రమాణంగా' నిర్ణయం అయిపోతుంది.

దొంగలందరూ ఒకటే అయినట్లు ప్రొప్రయిటర్లు అంతా కూడా ఒకటిగానే ఉండడం మంచిది. "వైరములు వాణిజ్యమందే" అనేమాట కేవలం బాహ్య స్వరూపమే. లోపల్లోపల అందరి ధ్యేయం (ప్రేక్షకుల అజ్ఞానం వలన అసహాయత వలన వ్యసన పరాయణత్వం వలన) ధన సంపాదనే. కనుక మనలో మనం పోటీ పడుతున్నట్లు కనబడాలే తప్ప నిజంగా పోటీ పడకూడదు. ఒక ప్రేక్షకుడికి ఒకే టైములో రెండు ఛానల్సులో వచ్చే వార్తలుగాని, సీరియల్సుగాని చూడాలని అనిపిస్తే వాడు అలాంటి సదుపాయం ఉన్నరకం టి.వి.సెట్ కొనుక్కోవాలే తప్ప మనం మాత్రం (వారి సదుపాయం కోసం టైములు సర్దుబాటు చేసుకోం).

"నేరం, క్రౌర్యం, అశ్లీలం, అసంభావ్యం లాంటివి తెరకెక్కించేటప్పుడు ప్రేక్షకుల ఊహకు ఏమీ వదలకూడదు. అంతేకాక వాటిని వీలున్నంత వివరంగానూ, స్లో మోషనులోనూ చూపించడం సాధనచేసి అలవాటు చేసుకుంటే రాబోయే తరంవారికి ఆ చర్యల అవలంబన సులువుగా పట్టుబడుతుంది. లక్షలాది మందికి ఒకేసారి ఎలాంటి విషయాన్నైనా చెప్పగల యంత్రాంగం మన చేతిలో ఉంది. సినిమాలకి ఉన్నపాటి స్వల్పంగానైనా సెన్సారు బాధ మనకు లేదు. సినిమాలలో స్త్రీలను అర్ధనగ్నంగా చూపించి అపఖ్యాతి పాలవుతున్నారు. మనం మన కథలలోని స్త్రీలకు (పురుషులకి కూడా) ఎంతెంతో విలాసవంతాలైన భవనాలు, విశేషమైన వెలలు కలిగిన దుస్తులు, నగలు ఇతర అలంకారాలూ, ఫర్నిచర్ - క్రోకరీ, ఆఖరికి డోర్ మ్యాట్, డోర్ కర్టెన్లూ కూడా కోట్లకి పడగలెత్తినవారి స్థాయిలోనివే ఏర్పాటు చేస్తాము. మన కథలలో నిజ జీవితంలో లాగ స్వల్ప ఆదాయపువారు గాని మధ్యతరగతి వారుగాని పాత్రలుగా ఉండరు. హై లెవల్ వారే మనపాత్రలు. అందుచేత కుట్రలు, కుతంత్రాలు, ద్వేషాలు, అసూయలు, కక్షలు, అక్రమ సంబంధాలు అన్నీ కూడా హైలెవల్లోనే ఉంటాయి. ఇలాంటివి కథావస్తువులుగా తీసుకోవడం చేతగాని రచయితలు మన గ్రూపులోకి రారు. వాళ్లు ఎక్కడో పత్రికలలో చిన్న చిన్నవేవో రాసుకుంటూ ఆ పత్రికల్లోనే రేగే విభేదాత్మక చర్చలకు గురవుతూ అదే కైవల్యంగా బతికి బతికి చస్తారు. వాళ్లు వ్రాసే రాతలు "యావత్తైలం తావద్వ్యాఖ్యానం" అన్నట్లు నిల్వ ఉండవు. మన బాధ్యత పరిమాణం ఎక్కువ. మనం చేపట్టే కథ కనీసం ఏడువందలు ఎపిసోడ్లు ఉండడం మన కర్తవ్యం. అదేదో పడమటి దేశంలో ఒక సీరియల్ ఇరవై రెండువేల ఎపిసోడ్లుగా నడుస్తోందిట. దీని అర్థం ఏమిటంటే మనం పడమటి ప్రభువుల నుండి రాజకీయ కుతంత్రాలు మాత్రమే కాక దృశ్య మాధ్యమానికి సంబంధించిన తంత్రం కూడా నేర్చుకోవాలని. వాడెవడో ఈ పద్ధతిని "సబ్బు నురగ కథనం" అని వేళాకోళం చేశాడట. చేస్తే చేసేడు. సబ్బు నురగ లేకుండా ఎవడు మాత్రం బతగ్గలడు? వాడి పాపాన వాడే పోతాడు.

మధ్యాహ్నం పూట జరిగే సెషన్‌లో ఒక్క పాయింటు మాత్రం తప్పకుండా చెప్పాలి. ఇది నాకు ఎన్నోచప్పట్లని ఇచ్చే సంగతి. నా వృత్తిలో ఉన్న ఎవరితోనూ కూడా ఈ పాయింటు నేనింతవరకూ చెప్పలేదు. ఆ మధ్యని 781 ఎపిసోడ్లు నడిచిన ఒక డెయిలీ సీరియల్‌కి 565 దగ్గర ప్రొడ్యూసర్‌గారికి, హీరోగారికి డబ్బు దగ్గర తగాదా వచ్చింది. హీరోగారు తనకి అప్పటివరకు రావలసిన సొమ్ము చేతికి చిక్కించుకొని, "ఇంక



**బాలీవుడ్ హీరోల 'నడుము' కథ!**

ఇదేదో కొత్త రకంగా వుంది కదూ? ఒకప్పుడు సన్నీదేవల్ నడుముకు డింపుల్ కపాడియా దృష్టి తగిలి అతను యాక్షన్ చిత్రాల్లో చేయలేకపోయాడనే జోకుండేది. తరువాత షారూఖ్ ఖాన్ కొచ్చిందా నడుము నొప్పి. అటు పైన మెల్లమెల్లగా పాకుతూ పాకుతూ ఇప్పుడు సంజయ్ దత్, గోవిందలక్కూడా వచ్చేసి ఇద్దరూ లండన్ వెళ్లార్ట చికిత్స కోసం. "సంజయ్ దత్తంటే అమితాభ్ తరవాత ఆంగ్రీ యంగ్ మాన్‌గా ఇమేజ్ సంపాదించుకున్న నటుడు. మరి గోవిందకూ ఎందుకొచ్చింది?" అంటే, "మరేం లేదు, డాన్సుల్లో విపరీతంగా నడుము ఊపుతాడు కదా అందుకని!" అని సమాధానం వచ్చిందట. అదండీ సంగతి!

నేను మీ సీరియల్‌లో నటించను గాక నటించను. మీ బాబుతో చెప్పుకోండి అని తప్పుకున్నాడట. అప్పుడు ఆ ప్రొడ్యూసరు గారు ఆయనగారి "బాబు" (అబ్బాయి) దగ్గర తన గోడు వెళ్లబోసుకోగా అతడు "ఇదో పెద్ద ఆటంకమా?" అని నవ్వి దానికి పరిష్కారం చెప్పాడు. అదేమిటంటే 566వ ఎపిసోడ్‌లో హీరో ఒక కారు ప్రమాదంలో తన మొహం పూర్తిగా ఆనవాలు పట్టలేనంతగా దెబ్బలు తిన్నాడని, దానిమూలంగా అతని మొహానికి ప్లాస్టిక్ సర్జరీ చేయవలసి వచ్చిందని - ఎస్టాబ్లిష్ చేసి ఆ పాత్రకి పాత హీరో తీసుకునే పారితోషికంలో పదోవంతు సొమ్ముకే నటించే ఒకాయనని మిగిలిన 216 ఎపిసోడ్లకీ ఫిక్సు చేసుకొని కథ నడిపించారు. అప్పుడు ప్లాస్టిక్ సర్జరీ అనే ఐడియాని ఇంకొక ప్రొడ్యూసర్ గారు జేబులోని విజిటింగు కార్డు అంత సులువుగా తీసి తన టేబులు మీద పెట్టుకున్నారు. ఫలితంగా "ఇంకొక పది ఎపిసోడ్లలో ముగిసిపోతుంది, భగవంతుడా ఈ ప్రకటన కర్తలందరూ వర్షిస్తున్న డబ్బు ఆగిపోయి ఛస్తుందే!" అనే బెంగకి బంగారంలాంటి తీగె సాగింది. కథలో ఉన్న ఇద్దరు హీరోలకీ మోటారు సైకిల్ యాక్సిడెంటు. ఇద్దరికీ మొహాలకి గాయాలు. వాళ్లిద్దరి మొహాలూ వాడిది వీడికీ, వీడిది వాడికి వచ్చేటట్టు ప్లాస్టిక్ సర్జన్ గారు తనవంతు కృషి చేసి కథ నడిపించాడు. కన్యాశుల్కం నాటకంలో "ఏనుక్కి కావలసినంత రోడ్డు" అన్నట్లుగా ప్రొడ్యూసర్ గారికి కనీసం మరోవంద ఎపిసోడ్లకి కథ. ఆ ఇద్దరు మొగాళ్ల పెళ్లాలూ ఇళ్లకి చేరిన తమ మొగుళ్లని చూసి నువ్వు నా మొగుడివి కాదంటే నువ్వు నా మొగుడు కాదని పేచీలకీ, ఘర్షణలకీ, ఏడుపులకీ, ఆఖరికి పోలీసు కేసులకీ సిద్ధపడిపోయారు. ఇద్దరు మొగవాళ్లూ ఎవరి భార్యతో వారు "నేను నీ మొగుణ్ణేనే తల్లీ, నా కంఠస్వరమే గుర్తుపట్టలేకపోయావా!" అంటారే తప్ప యాక్సిడెంటు జరిగిందనీ ఇదంతా ప్లాస్టిక్ సర్జను గారు చేసిన మాయ అనీ చెప్పి చావరు. పెళ్లాల్తో దాపరికాలుండే మొగుళ్లకి జీవితంలో కంటే టీవీలో ఎక్కువమందికి స్థానం ఉంటుంది.

ఇలాంటి సృజనాత్మక, దుర్జనాత్మక ఐడియాలు పుష్కలంగా మెదళ్లలో ఉన్న మహనీయులము, మహిమాన్వితులము, మహా - అను భావులము. మేము కేవలం 16 మందిమే కలుసుకుంటున్నప్పటికీ, చిన్నా పెద్దా, ఆడా మొగా - తేడాలు లేకుండా కోట్లాది మందిని ప్రభావితుల్ని చేయగల "ఇచ్చిపుచ్చుకునే" (ధన సాధనా) చాతుర్యం చేత మేము "తీసిపారేయ" వలసిన వాళ్లము కాము. (తీసిపారేయటం అసాధ్యం),

❄ ❄ ❄

ఆడుకుంటూ, పాడుకుంటూ, నవ్వుకుంటూ, కేరించుకుంటూ, వెక్కిరించుకుంటూ, వేళాకోళాలు చేసుకుంటూ అనుకున్న టైముకి లక్ష్మీ సెంటరు నుంచి బయలుదేరాం. వ్యాను ఏ.సీ. చేసి పరమ సౌఖ్యంగా స్వర్గానికి బెత్తెడు దూరంలో ఉంది. డ్రైవరుకీ, మాకూ మధ్య ఉన్న దళసరి ప్లాస్టిక్ గోడకి అమర్చి ఒక 29 ఇంచి - ఫ్లాట్ టీ.వీ. ఉంది. దాంట్లోంచి సౌండు రాకుండా బొమ్మ మాత్రం వచ్చేటట్టు చేసుకున్నాం. సుఖంగా, హాయిగా, థ్రిల్లింగుగా ఉంది.

నగరం దాటి నాలుగు కిలోమీటర్లు వచ్చేసరికి నాకు కడుపులో ఏదో వికారం ప్రారంభమయింది. వాంతికి సూచనలా ఉంది. అంత అందమైన, శుభ్రమైన వ్యానులో వాంతి చేసుకోవడం ధర్మం కాదు. కిటికీలోంచి తల బయటకి పెట్టగల ఏర్పాటు లేదు. అందుకని వ్యాను ఆపించి దిగవలసే వచ్చింది. డ్రైవరు . "రోడ్డుదిగి అటెళ్లండి. అక్కడ నీళ్లున్నాయి. చేనుఉంది. మీరు వాంతి చేసుకున్నా, ఇంకేదో చేసుకున్నా, సదుపాయం. మీకు డెలికసీ కలక్కుండా వ్యాను కొంచెం ముందరకి తీసుకెళ్లి ఆపుతాను". అని నన్ను నా పాటికి వదిలేశాడు. నేను నాపనిమీద చేనులోకి వెళ్లాను.

వాంతి అయింది. తిన్నది సరిగ్గా జీర్ణం కాకపోతే అంతేమరి! "ఒరేయ్, చదివింది సరిగ్గా ఒంటబట్టకపోతే ఇంకొకరికి చెప్పేటప్పుడు గొంతు బాధ తప్ప పదార్థం రాదు." అనేవారు మా శేషయ్య మాష్టారు.

❄ ❄ ❄

ధాం!...

చెవులు దద్దరిల్లాయి.

అటు చూశాను.

కళ్లు బైర్లు కమ్మాయి.

వ్యాను మొత్తం పేలిపోయింది.

రోడ్డంతా శవాలు, ముక్కలు, గాజుపెంకులు...

వ్యానులో బాంబు ఉందా!? ఏమో... వెళ్లి చూడడానికే భయం. అక్కడే రాయిలాగా నిలబడి ఉండిపోయాను.

వెనక నుంచి వస్తున్న రెండు కార్లూ ఒక బస్సూ అక్కడ ఆగాయి.

ముందువేపునుంచి వస్తున్న ఒక లారీ, రెండు మోటారు సైకిళ్లు - అల్లంత దూరాన ఆగాయి.

మూడవ మోటారు సైకిలు మీద ఇద్దరున్నారు. ముందువైపున ఒక ఎర్ర జెండా కట్టి ఉంది. వాళ్లు ఆగలేదు. వ్యాను పేలిపోయిన ప్రదేశం దాటి ముందుకు సాగుతూ ఒక కాగితం నామీద విసిరేసి అలా సాగిపోయారు.

❄ ❄ ❄


"సమ సమాజం స్థాపించాలనీ, అసాంఘిక శక్తులని మొదలంటా నాశనం చెయ్యాలని మా ఆదర్శం. మాకు రాజకీయ నాయకులు అందుబాటులో ఉండరు. పెట్టుబడిదారులు పట్టుబడని చోరులు. పోలీసులు నిర్భాగ్యులు. మీరు ప్రజల మంచితనం మీద కముకు దెబ్బలు కొట్టి సమాజానికి తీరని అపచారం చేస్తున్నారు. మీరు చట్టానికి దొరకని నేరస్థులు. అందుకే మీకీ శిక్ష.

అమ్మయ్య! ఎలాగో నా వాంతి ధర్మమా అని బతికిపోయాను అని గుండెమీద చెయ్యి వేసుకున్నాను.

❄ ❄ ❄

"అయ్యో అదేమిటండీ పెన్నుతో గుండెల్లో పొడుచుకుంటున్నారు!? రాసింది చాలు కాని ఇంకలేచి వెళ్లి నిదురపోండి. ప్రొద్దున్నే అదేదో పిక్నిక్‌కి అఘోరించాలి గావును అని ఒక కీచుగొంతు నా చెవిలోకి ఒక మెత్తని చెయ్యి నా నెత్తిమీదానూ.

■



### చదరంగం పావయ్యాట్!

వివేక్ ఒబెరాయ్, ఐశ్వర్య కోసం చాలా పాట్లు పడుతున్నాడని వార్తలు వినిపిస్తూనేవున్నాయి. అసలింతకూ సల్మాన్ ఖాన్‌కు వ్యతిరేకంగా అతన్ని రెచ్చగొట్టిందెవరూ? అంటే, తెర చాటునే వుండి కథ నడిపిస్తున్న ఆ వ్యక్తి, ఇంకెవరో కాదు. సాక్షాత్తూ ఐశ్వర్యారాయ్ జనకుడే! ఆయనకు సల్మాన్‌తో ఐశ్ ప్రేమాయణం అస్సలు గిట్టదు. కూతురిని ఏమీ అన్లేక, వివేక్ ఆమెకు జోడీ అయితే కొంత వరకూ బాగుంటుందన్నాట్ట. అంతందగత్తెతో పెళ్లంటే కళ్లు బైర్లు కమ్మనివారుంటారా? ఆ దెబ్బకు వివేకం పోగొట్టుకున్న వివేక్, సల్మాన్‌తో కయ్యానికి కాలు దువ్వాడు. చివరికేమవుతాడో ఏమిటో?